


# కరపత్రం

SINCE 2014

గురువారం అక్టోబర్ 17 2024 | సంపుటి :0 | సంచిక : 9 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## సీఎం రేవంత్‌ను కలిసిన దేవిశ్రీప్రసాద్



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయనతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టివిక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానం పలికారు. ఆయనతో పాటు నిర్మాత బండ్ల గణేశ్ ఉన్నారు.

## డ్రైవర్‌కు గుండెపోటు..

### పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు




బాపట్ల: డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో ఆర్టీసీ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. బాపట్ల జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు రేపల్లె నుంచి చీరాల వెళ్తుండగా కర్లపాలెం వద్ద డ్రైవర్ సాంబశివరావుకు గుండెపోటు వచ్చింది. బస్సు వేగాన్ని తగ్గించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ మాత్రం మృతిచెందారు. బస్సు అదుపుతప్పే సమయంలో సైకిల్‌ను ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు.

## స్టే ఇస్తూ పోతే..

### ఎన్నటికీ తేలదు.. ఐఏఎస్‌ల పిటిషన్లపై హైకోర్టు వ్యాఖ్యలు



డీవోపీటీ ఉత్తర్వులు సవాల్ చేస్తూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ కేడర్‌లో పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

2 లో

## రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

- రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500 కోట్లు
- ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న

2 లో



రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని





## సబ్ రిజిస్ట్రార్లపై కొరడా

- కీలక స్థానాల్లో ఉన్న12 మందికి స్థానచలనం
- గత బదిలీల్లో అవకతవకల నేపథ్యంలో రిజిస్ట్రేషన్ల శాఖ చర్యలు

హైదరాబాద్: స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ పలువురు సబ్ రిజిస్ట్రార్లపై కొరడా ఝుళిపించింది. గ్రేడ్–1, 2 కేటగిరీలకు చెందిన 12 మంది సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేసింది. జిల్లాల్లో పనిచేస్తున్న ఏడుగురికి అదనపు విధుల కింద హైదరాబాద్ నగరంలోని పలు కీలక స్థానాల్లో పోస్టింగ్‌లు ఇచ్చింది.

2 లో

## అర్ధరాత్రి యువతిపై అత్యాచారం.. పోలీసుల అదుపులో ఆటో డ్రైవర్




2 లో

- గచ్చిబౌలి వద్ద జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు పురోగతి సాధించారు.

హైదరాబాద్: గచ్చిబౌలి ఠాణా పరిధిలో అర్ధరాత్రి యువతిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆటోడ్రైవర్ ప్రవీణ్‌ను లింగంపల్లి పరిధిలోని గోపీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఫోన్ నంబర్ ఆధారంగా కేసును ఛేదించారు.

# తులం బంగారం హామీపై కేటీఆర్ సెటైర్లు

### గోల్డ్ షాపుల్లో స్టాక్ లేదా..? బంగారం గనుల్లో తవ్వకాలు ఆగిపోయాయా..?

లక్షలాది లగ్గాలు జరిగే మ్యారేజ్ సీజన్ మళ్లా వచ్చింది.. ఈ సారి కూడా తులం బంగారం తూచ్ తూచేనా ముఖ్యమంత్రి..? అని కేటీఆర్ ప్రశ్నించారు. శుభ ముహూర్తాలతో పెళ్లి సందడి మొదలైంది.. మరి మీ కల్యాణమస్తు కానుక అమలుకు సుముహూర్తం దొరకట్లేదా..? పది గ్రాముల పసిడి ఆశజూపి ఆడబిడ్డల ఓట్లు వేయించుకున్నావ్.. ఆడిన మాట తప్పి పచ్చని పందిళ్ల సాక్షిగా పచ్చి దగా చేస్తున్నావ్..! అంటూ కేటీఆర్ మండిపడ్డారు. కనకపు సింహాసనమున కూర్చున్నాక.. కనకం హామీని మర్చిపోయావా..? లంకె బిందెలు దొరకలేదన్న నైరాశ్యంతో నవ వధువులకు ఇవ్వాల్సిన పుత్తడిని ఎగ్గొట్టడం భావ్యమా..? పేదింటి పెండ్లి కూతుళ్లకు టన్నుల కొద్ది గోల్డ్ బాకీ పడ్డావ్ నీవు%ా% ఒలింపిక్స్‌లో మోసాల పోటీలు పెడితే నీకు గోల్డ్ మెడల్ గ్యారెంటీ..! గట్టి మేళాలు మోగుతున్నాయి ..వట్టి మాటలు ఇంకెన్నాళ్లు.. గోల్డ్ షాపుల్లో స్టాక్ లేదా..? బంగారు గనుల్లో తవ్వకాలు ఆగిపోయినయా..? వాగ్దానం చేసి వంచించడం మంచిది కాదు.. ఆడబిడ్డలు బాధపడితే అరిష్టం.. ఈ సీజన్‌లోనైనా తులం బంగారం పథకాన్ని ప్రారంభించండి..! అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.



## బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకే హైడ్రా: కేటీఆర్

హైదరాబాద్: కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అవే ఇళ్లను ఇప్పుడు ఆక్రమణలని అంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు అండగా ఉంటామని.. రక్షణ కవచంలా నిలుస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎస్టీపీలు(మురుగు నీటి శుద్ధి కేంద్రాలు), ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలిస్తామని పేర్కొన్నారు. "బస్తీల్లోకి వెళ్లి భరోసా కల్పిస్తాం.. లీగల్ సెల్ ద్వారా అండగా ఉంటాం. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల గొడవ జరిగింది. రాడార్ స్టేషన్‌తో స్థానికులకు ఒక్క ఉద్యోగం కూడా రాదు. పర్యావరణానికి నష్టం కలిగించే ప్రాజెక్టుకు అనుమతి ఎలా ఇస్తారు? మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఎలా తెస్తారు? ప్రభుత్వ అనాలోచిత విధానాలతోనే పేదలకు ఇబ్బందులు. సరైన ప్రణాళిక లేకుండా ఇష్టం వచ్చినట్లు ముందుకెళ్తున్నారు. మూసీ విషయంలో రోజుకోమాట మాట్లాడుతున్నారు. దీని పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామని అంటున్నారు. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకు హైడ్రాను తీసుకొచ్చారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్తాం. మురుగునీటి శుద్ధి కేంద్రాలను వంద శాతం మేమే పూర్తిచేశాం" అని కేటీఆర్ తెలిపారు.





కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ఈ పది నెలల కాలంలో వేల సంఖ్యలో వివాహాలు జరగ్గా.. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదు. రాబోయే రోజుల్లో లక్షలాది పెళ్లిళ్లు జరగబోతున్నాయి.. మరి తులం బంగారం మాట ఏంటని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్‌ను నిలదీశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 17 2024

# సబ్ రిజిస్ట్రార్లపై కొరడా

మొదటిపేజీ తరువాయి

జులై నెలాఖరులో జరిగిన స్థానచలనాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని, పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయని, పలువురు కీలక స్థానాలు దక్కించుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక ఇచ్చింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాఖలో అంతర్గతంగా విచారణ చేయించారు. ఉన్నతాధికారుల నుంచి నివేదిక తెప్పించి చర్యలకు ఉపక్రమించారు. చార్మినార్ జోన్ పరిధిలోకి వచ్చే కీలకమైన సబ్ రిజిస్ట్రార్ల స్థానాల్లో మూడు నెలల క్రితం జరిగిన బదిలీలపై శాఖ నిశితంగా దృష్టి సారించింది. రాబడి ఎక్కువగా ఉన్న కార్యాలయాలను కొందరు కొన్నేళ్లుగా వదిలివెళ్లడం లేదని, అక్కడ పనిచేసి మరోచోటికి బదిలీ అయి వెళ్లినా.. ఆ తదుపరి బదిలీల్లో తిరిగి పాత స్థానానికే వస్తున్నారని ఉన్నతాధికారులు గుర్తించారు. సాధారణంగా ఏ-కేటగిరీ కార్యాలయాల్లో పనిచేస్తున్నవారిని బీ, సీ కార్యాలయాలకుబీ బీ-కేటగిరీ కార్యాలయాల్లో పనిచేస్తున్నవారిని ఏ, సీ కార్యాలయాలకుబీ సీ-కేటగిరీ వారిని ఏ, బీ కార్యాలయాలకు బదిలీ చేయాల్సి ఉంది. కానీ, కొందరు ఎప్పుడూ చివరి కేటగిరీకే పరిమితమవుతున్నారని, రాబడి అధికంగా ఉన్న స్థానాలను ప్రతిసారీ కొందరికే కేటాయిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో శాఖలో సమూల ప్రక్షాళనపై గత జులైలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టి సారించారు. అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు బదిలీలు చేపట్టాలని, ప్రజాప్రతినిధుల సిఫారసులతోపాటు తన ప్రమేయం కూడా ఉండబోదని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ పలు స్థానాల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ నివేదిక అందడంతో కఠిన




చర్యలకు మంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ తాజా చర్యలు చేపట్టింది. మరోవైపు, ఇప్పటికే గత నెల 28న జిల్లా రిజిస్ట్రార్ల స్థాయిలో నలుగురిని బదిలీ చేశారు. హైదరాబాద్ నగరం పరిధిలోని కీలక స్థానాలను జిల్లాల్లో పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్లకు కేటాయించారు. అదనపు విధుల(ఓడీ) పేరుతో తొలిసారి ఈ నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా రామగుండం సబ్ రిజిస్ట్రార్ ఎం.బాలకృష్ణను గండిపేట సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఉన్న ఎం.డి.అసీఫుద్దీన్‌కు శేరిలింగంపల్లిబీ మెదక్‌లో ఉన్న ఎం.శ్రీలతకు సరూర్‌నగర్‌బీ ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఉన్న మోసెస్ భాస్కర్‌కు ఉప్పల్‌బీ వరంగల్ జిల్లా నర్సంపేటలో ఉన్న ఎ.గిరిధర్‌కు కూకట్‌పల్లిబీ యాదాద్రి జిల్లా మోత్కూరులో ఉన్న ఎ.అశోక్‌కు కుత్బుల్లాపూర్‌బీ నాగర్‌కర్నూల్‌లో ఉన్న ఎం.డి.అఫ్జలుద్దీన్‌కు పటాన్‌చెరు (జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2) బాధ్యతలు అప్పగించారు.

# స్టే ఇస్తూ పోతే..

మొదటిపేజీ తరువాయి

డీవోపీటీ ఉత్తర్వులపై ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, సృజన, శివశంకర్, హరికిరణ్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను నిలిపివేసేందుకు క్యాట్ నిరాకరించిన విషయం విధితమే. అధికారుల పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు క్యాట్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని కోరింది. అయితే, తమకు ఇంకా ఆర్డర్ కాపీ రాలేదని అధికారుల తరఫున న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఐఏఎస్‌ల పిటిషన్లను క్యాట్ అడ్మిట్ చేసుకుందని.. ట్రైబ్యునల్‌లో నవంబర్ 4న విచారణ జరుగనున్నదని చెప్పారు.

అయితే, నవంబర్ 4వ తేదీ వరకు రిలీవ్ చేయొద్దని కోరారు. రిలీవ్ చేసేందుకు 2 రాష్ట్రాలు డీవోపీటీని గడువు కోరాయని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. రిలీవ్‌కు 15 రోజులు గడువు ఇవ్వాలని డీవోపీటీని కోరాయని చెప్పారు. దీనికి హైకోర్టు స్పందిస్తూ.. స్టే ఇస్తూ వెళ్తే.. ఈ అంశం ఎన్నటికీ తేలదన్నారు. వివాదాన్ని తేలుస్తామని.. ముందైతే కేటాయించిన రాష్ట్రాల్లో చేరాలన్న హైకోర్టు సూచించింది. బాధ్యతాయుతమైన అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగనీయవద్దని చెప్పింది. మరోసారి పరిశీలించాలని డీవోపీటీని ఆదేశించమంటారా?.. సమాఖ్య దేశంలో రాష్ట్రాలను కూడా విశ్వాసంలోకి తీసుకోవాలి కదా? అంటూ ప్రశ్నించింది. పిటిషన్లపై డీవోపీటీ, అధికారుల తరఫున న్యాయవాదుల వాదనలు వినిపించారు. ప్రస్తుతం కోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. మరికొద్దిసేపట్లో తీర్పును వెల్లడించే అవకాశం ఉన్నది.

## అర్ధరాత్రి యువతిపై అత్యాచారం.. పోలీసుల అదుపులో ఆటో డ్రైవర్

మొదటిపేజీ తరువాయి

నిందితుడి స్వగ్రామం నల్గొండ జిల్లా కేతిపల్లిగా గుర్తించారు.

చెన్నైకి చెందిన యువతి(32) గచ్చిబౌలిలోని నానక్‌రాంగూడలో నివాసం ఉంటున్నారు. ఆమె ఓ ప్రైవేటు సంస్థలో ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల దసరా సెలవుల నేపథ్యంలో సొంతూరు వెళ్లిన యువతి సోమవారం అర్ధరాత్రి బస్సులో నగరానికి చేరుకున్నారు. నగర శివారు రామచంద్రాపురం దగ్గర రాత్రి 1.30 గంటలకు బస్సు దిగాక నానక్‌రాంగూడ వెళ్లేందుకు ఒక ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లేమార్గంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన రోడ్డులో ఉన్న మసీద్‌బండ కమాన్ వద్దకు రాగానే జనసంచారం లేకపోవడం చూసి డ్రైవర్ వాహనాన్ని పక్కకు నిలిపాడు.

యువతి ప్రశ్నించేలోపే వెనుక సీటులోకి వచ్చాడు. ఆమె నోరునొక్కి దాడి చేశాడు. అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించగా మరోసారి దాడి చేశాడు. దీంతో తలకు గాయమైంది. ఆమె గట్టిగా కేకలు వేయడంతో దారిన వెళ్తున్న ఫుడ్ డెలివరీ బాయ్స్ గమనించి ఆటో దగ్గరికి వచ్చారు. ఈలోపు అతను యువతిని కిందకు తోసేసి వెంటనే పారిపోయాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువతిని భరోసా కేంద్రానికి తరలించారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నిత్యం నేర్చుకునే దృక్పథంతోనే నేరాల ఛేదన సాధ్యం: డీజీపీ జితేందర్

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: నిరంతరం నేర్చుకుంటూ, తప్పులు సరిదిద్దుకుంటూ, జాగ్రత్తలు పాటిస్తేనే నేరాల ఛేదన సాధ్యమవుతుందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని పోలీసు అకాడమీలో తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మొదటి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో మొదటి పోలీసు డ్యూటీ మీట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పోలీసుల్లో బృంద స్ఫూర్తిని పెంచుతుందని తెలిపారు. అన్ని కేసులను సాంకేతిక ఆధారాలతో ఛేదించాలని సూచించారు. న్యాయం జరిగితేనే బాధితులకు పోలీసు వ్యవస్థపై నమ్మకం వస్తుందని చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సీఎస్ శాంతి కుమారి హాజరయ్యారు. నేటి నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన 400 మంది పోలీసులు పాల్గొన్నారు. దైనందిన డ్యూటీలో భాగంగా కేసుల విచారణలు, మెలకువలపై ఇక్కడ పోటీలు ఏర్పాటు చేశారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ తదితరాలపై పోటీలున్నాయి. కేసుల ఛేదన, ఆధారాల సేకరణపై ఉన్నతాధికారులు సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్ భగవత్, శిఖా గోయల్ సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా? కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేశామన్నారు. తెచ్చిన అప్పులతో దశాబ్దాల కష్టాలు తీర్చామన్నారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. నెలల పాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్లు ఏం చేశారని నిలదీశారు. రాష్ట్రంలో సంపద సృష్టించే ప్రయత్నం చేయకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అప్పులు రాష్ట్ర భవిష్యత్ కే పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

## 20 సార్లు హత్యాయత్నాలను ఎదుర్కొని.. మహిళా మంత్రిగా బాధ్యతలు చేపట్టి..!



నేడు కొలువుదీరిన జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో సకీనా ఈటూ కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇంతకీ ఆమె స్టోరీ ఏంటంటే..?

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయగా.. ఆయనతో పాటు ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ .సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ(%ూణూ%) అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపు దక్కించుకున్నారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ.. ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని.. జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు.

జమ్మూ ప్రజల వాయిస్ కోసమే..

జమ్మూలోని నౌషెరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ ఈ రోజు డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. "ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారు" అని సీఎం అన్నారు.

## దేశవ్యాప్తంగా 9 మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

### కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా "జెడ్ ప్లస్" కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ మాజీ సీఎం మరియు బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీరియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు. జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్, ఎన్సీ నేత ఫరూఖ్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా ఈ సెక్యూరిటీ కవర్‌లో ఉన్నారు. ఆరు వీఐపీ సెక్యూరిటీ బెటాలియన్లు కలిగిన సీఆర్‌పీఎఫ్, దీని కోసం ఏడో బెటాలియన్‌ని స్వీకరించాలని కోరింది. తాజా బెటాలియన్ కొన్ని నెలల క్రితం పార్లమెంట్ రక్షణగా ఉండేది. గతేడాది పార్లమెంట్‌లో సెక్యూరిటీ ఉల్లంఘటన తర్వాత, సీఆర్‌పీఎఫ్‌ని తీసేసి పార్లమెంట్ రక్షణని సీఐఎస్ఎఫ్‌కి అప్పగించారు. కొత్త టాస్క్‌ని చేపట్టడం కోసం ముఖ్యమంత్రి భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం ఇటీవల ఢిల్లీ వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం.. ఈ తొమ్మిది మందిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సీఆర్‌పీఎఫ్ చేపడుతున్న అధునాతన భద్రతా అనుసంధాన(ఏఎస్ఎల్) ప్రోటోకాల్‌ని కలిగి ఉంటారని తెలుస్తోంది. ఏఎస్ఎల్ ప్రోటోకాల్ ప్రకారం.. వీఐపీలు సందర్శించాల్సిన ప్రదేశం మొత్తం భద్రతా అధికారుల నిఘాలోకి వెళ్లిపోతుంది. ఇలాంటి ప్రోటోకాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, గాంధీ కుటుంబంలోని ముగ్గురితో సహా ఐదుగురికి ఈ ప్రోటోకాల్ ఉంది. యాంటీ టెర్రర్ ఆపరేషన్స్ నిర్వహించే ఎన్ఎస్‌జీ కమాండోలను ఇకపై పూర్తిగా టెర్రర్ ఆపరేషన్లపై దృష్టిసారించేలా చేయడం కేంద్ర ప్లాన్‌గా తెలుస్తోంది. వీరిని వీఐపీ భద్రత విధుల నుంచి తప్పించే ప్రణాళిక 2012లోనే తయారైంది. కేంద్రం ఎన్ఎస్‌జీని పునర్నిర్మాణం చేయాలని భావిస్తోంది. ఎన్ఎస్‌జి తీవ్రవాద వ్యతిరేక మరియు హైజాక్‌కి వ్యతిరేక ఆపరేషన్స్ చేయడానికి వీలు కలుగుతుంది. వీఐపీ భద్రతా నుంచి ఎన్ఎస్‌జీని విత్ డ్రా చేసిన తర్వాత 450 మంది భద్రతా బాధ్యతల నుంచి రిలీవ్ అవుతారు.

## కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

### రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు

### కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీర్రా%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి

### భారత దౌత్యవేత్తలపై ఆంక్షలు విధించాలి

### కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ 1

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై నిషేధం విధించాలని కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ డిమాండ్ చేశారు. భారత దౌత్యవేత్తలపై కూడా ఆంక్షలు విధించాలని మంగళవారం ఒట్టావాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ భారత్‌కు చెందిన హింసాత్మక, తీవ్రవాద, ఉగ్రవాద సంస్థ అని, అది కెనడాతో పాటు ఇతర దేశాలలో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తుందని, ఆ సంస్థపై నిషేధం విధించాలని అన్నారు.

భారత ప్రభుత్వం, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం కెనడాలో దౌత్యవేత్తల ద్వారా క్రిమినల్ చర్యలకు పాల్పడుతోందని అన్నారు. కెనడియన్ నివాసాలపై, వ్యాపారాలపై కాల్పులు జరపడం, కెనడియన్లను చంపడం వంటి నేరపూరిత చర్యలు చేపడుతోందని, ఇది చాలా తీవ్రమైన అంశమని అన్నారు. కెనడియన్ల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తూ%ళా% తమ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తాను దేశాన్ని ప్రేమిస్తున్నానని, తమ దేశ ప్రజాస్వామ్యం, ప్రజలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. భారత్‌పై ఒత్తిడి పెంచేంద



## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబెర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.



**-సాహసం జిల్లా అధ్యక్షుడు కానుగుల రమనకర్**

**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**

బుధవారం రోజు గజ్వేల్ పట్టణంలోని సామాజిక హక్కుల సంఘం(సాహసం) కానుగుల రమనకర్ ఆధ్వర్యంలో గత 3 సం"రాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబెర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి కోరుతూ గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం సాహసం జిల్లా అధ్యక్షుడు కానుగుల రమణాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబెర్స్మెంట్ విడుదల చేయక గత బిఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులను అనేక ఇబ్బందులు గురిచేసిందని స్కాలర్షిప్ లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల ఆర్థిక భారంతో చదువుకు దూరం అయ్యారని అందుకే విద్యార్థి యువజన లోకం బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకుంది. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం కూడా విద్యార్థులకు న్యాయం చేయట్లేదని తక్షణమే స్కాలర్షిప్ మరియు రియంబెర్స్మెంట్ విడుదల చేయకుంటే తిరిగి మరో విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యం

**-గురుకుల వసతి గృహాల అద్దెలు చెల్లించని కెసిఆర్ సర్కార్**

**-తెలంగాణ సెంటిమెంట్ తో ఇంకెంతకాలం చెలగాటమాడుతారు**

**-డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి**

**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**

తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యమని ఇందుకు రాడార్ కేంద్ర అనుమతి, గురుకుల వసతి గృహాల అద్దెల చెల్లింపు అంశాలు నిదర్శనంగా నిలుస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పిడిచేడ్, వేముల ఘాట్, పల్లెపహాడ్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో అప్పులపాలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత గత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుండగా, కనీసం పేద విద్యార్థులు విద్యనభ్యసించే గురుకులాల అద్దెలు



చెల్లించలేని దుస్థితికి తెచ్చినట్లు నిలదీశారు. అంతేకాకుండా 2017 లో దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ కేంద్రానికి అనుమతి ఇవ్వగా, దేశ రక్షణతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని కేటీఆర్ రాద్ధాంతం చేస్తున్నట్లు విమర్శించారు. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా కేంద్రం రాడార్ కేంద్ర ఏర్పాటుకు ముందుకు రాగా, సీఎం రేవంత్ రెడ్డికి ఆ ఘనత, క్రెడిట్ దక్కుతుందనే దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమవుతున్న కారణంతో కాంగ్రెస్ సర్కార్ ఆక్రమణలను తొలగిస్తుండడంతో తప్పు దోవ పట్టిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. మూసి నిర్వాసితులకు మంచి ప్యాకేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తూ ఖాళీ చేయిస్తుండగా, వారిని రెచ్చగొడుతూ కేసుల పేరుతో లబ్ధి పొందే కుట్రలు పన్నుతున్నట్లు విమర్శించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినప్పటికీ ఇంకా వారికి బుద్ధి రాలేదని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీని భూస్థాపితం చేయగా, ఉనికి కాపాడుకునేందుకు తెలంగాణ సెంటిమెంటును మరోసారి సొమ్ము చేసుకునే ప్రయత్నిస్తుండగా, వారి అక్రమాలు, అవినీతిని ప్రజలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉద్యోగులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని దుస్థితి దాపురించగా, ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆదాయాన్ని పెంచుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, న్యాయవాది అశోక్ రెడ్డి, నాయకులు సుఖేందర్ రెడ్డి, కర్ణకర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాములు గౌడ్, శివారెడ్డి, అంజాద్, అశోక్, అంజా గౌడ్, నర్సింహారెడ్డి, బాలు, బలా గౌడ్, దప్పు గణేష్, యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన



**-త్రిబుల్ ఆర్ ఆర్ బాధితులు**

**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ త్రిబుల్ ఆర్ బాధితులు మంగళవారం రోజు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి,త్రిబుల్ ఆర్ ఆర్ ఉత్తర భాగం గూర్చి కలిసి మాట్లాడారు సానుకూలంగా స్పందించారు అనంతరం అలైన్మెంట్ విషయంపై వినతిపత్రం అందజేశారు వారితో పాటు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేంద్ర కలిసి ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రి మరియు కిషన్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో, జోసెఫ్ కార్తీక్ మల్లేష్ కనకరాజు రాగిరి రైతులు మరియు చౌటుప్పల్ రైతులు వెళ్లడం జరిగింది

## పోగొట్టుకున్న మొబైల్ బాధితునికి అప్పగించిన గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు

**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సీఈఐఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన మహమ్మద్ ఖదీర్ గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో ఫోను ఎక్కడో పడిపోయిందని గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు ఐ ఎం బి ఐ నంబర్ ను సీఈఐఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది ఈ రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం



జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలధ్యక్షునిగా సదయ్య

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, అక్టోబర్16 కరపత్రం**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పెద్దపల్లి మండల అధ్యక్షులుగా అందుగులపల్లి గ్రామానికి చెందిన దామ సదయ్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దామ సదయ్య పోరాడిన తీరు, జైలు జీవితం అనుభవించారాని శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా తన నియామకానికి కృషి చేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, తదితరులకు సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు బీరువా పంపిణీ



**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లైన్స్ క్లబ్ గజ్వేల్ విస్డం ఆధ్వర్యంలో లయన్ శ్రీ రాధాకృష్ణ సతీమణి శ్రీమతి పద్మజ పుట్టినరోజును పురస్కరించుకొని లయన్ రాధాకృష్ణ సహకారంతో మండల పరిషత్ ఉన్నత పాఠశాల బంగ్లా వెంకటాపూర్ పాఠశాలకు పాఠశాల సామాగ్రిని భద్రపరచుకోవడానికి అవసరమైన బీరువా ను అందించడం జరిగింది ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా రీజినల్ చైర్పర్సన్ శ్రీ గోలి సంతోష్ కుమార్ మరియు జోన్ చైర్పర్సన్ నేటి శ్రీనివాస్ మరియు జోన్ చైర్పర్సన్ పి శ్రీనివాస్ గౌడ్ విస్డం ప్రెసిడెంట్ జూపల్లి సుధాకర్ దాతలు శ్రీమతి పద్మజ రాధాకృష్ణన్ మరియు లయన్ సంజయ్ గుప్తా మరియు లయన్ నాగేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



**వర్గల్ అక్టోబర్ 16 కరపత్రం**

వర్గల్ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన జిన్నా బాలరాజ్ బుదవారం ఉదయం ప్రమాదవశాత్తు గాయపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం



**- రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి**

**- సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలి**

**- సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలి.**

**- అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి**

**సిద్దిపేట అక్టోబర్ 16, కరపత్రం**

సిద్ధిపేట పోలీసు కమిషనర్ కార్యాలయంలో రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం.నిర్వహించడం జరిగింది.అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని సూచించారు. ఏరోజు కారోజు ఫైల్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు టెక్ టీమ్స్ సిబ్బంది చాలా కీలకమని తెలిపారు. బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తే రివార్డులు అవార్డులు తప్పకుండా వస్తాయని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా రివార్డులు అందజేస్తామని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించోద్దు, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలి, ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్, మొదటగా కలిసేది మిమ్మల్ని మీ ప్రవర్తన మర్యాద బాగుండాలి, ఫిర్యాదుదారుల సాధక బాధకాలు విని న్యాయం జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రిసెప్షనిస్టు తీసుకోవాలి, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి, ఫిర్యాదుదారులు నేరుగా రిసెప్షనిస్టు దగ్గరికి వస్తారని మీరు ప్రవర్తించే తీరు చాలా ముఖ్యమని తెలిపారు. రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రజల ఫిర్యాదుల పట్ల పోలీసులు బాద్యతాయుతముగా వ్యవహరించి, చట్ట పరంగా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని, రిసెప్షనిస్ట్ ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు, వెంటనే సి.సి.టి.యన్.యస్ ప్రాజెక్టు ద్వారా పిటిషన్ మేనేజ్మెంట్ లో ఆన్ లైన్ ఎంటర్ చేయలని పిటిషన్ మరియు ఎంక్వయిరీ రిపోర్ట్ స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. బాధ్యతలు నిర్వహించడంలో నిజాయితీ పారదర్శకత జవాబుదారిగా ఉండాలన్నారు. రిసెప్షన్ వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో 5 విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. పోలీసు ఉద్యోగం అంటే అధికారం అని కాకుండా బాధ్యతని తెలుసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పేదవారికి మహిళలకు వృద్ధులకు వారి సమస్యలు మానవీయ కోణంలో విని వెంబడే పరిష్కరించాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం

**గజ్వేల్ అక్టోబర్ 16, కరపత్రం**



గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలుర సముదాయం నందు మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అధ్యాపకురాలు టీ .లావణ్య ప్రపంచ ఆహార దినోత్సవం జరిపారు. దీనిలో భాగంగా డాక్టర్ ప్రిన్సిపల్ నిక్హత్ అంజుం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహారం విలువ తెలుసుకుని ఆహారాన్ని దుర్వినియోగం చేయకూడదని, పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని కోరారు. డాక్టర్ భవాని మాట్లాడుతూ కోటి విద్యలు కోటి కొరకే అని అటువంటి ఆహారం భగవంతుని స్వరూపం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు , ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కవిత ,మార్కండేయ, రామచంద్రం, జ్యోతి, అలివేలు, పద్మ మహేందర్ ,మహేందర్ రెడ్డి, నరేష్, శ్రీధర్ పాల్గొన్నారు

## తెలంగాణ అయ్యప్పల ఐక్య వేదిక ఆత్మీయ సమావేశం..

**నేటి తరం / కరపత్రం**




హిందూ సనాతన ధర్మాము పరిరక్షణ లో భాగంగా అయ్యప్ప దర్శనానికి శబరిమల వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన అయ్యప్ప స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ద ృష్టి సారించాలని అఖిల భారత అయ్యప్ప జాయింట్ యాక్షన్ కమిటీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అయ్యప్ప స్వాములు హిందూ సంఘాల ఐక్య వేదిక ఆత్మీయ సమావేశం బుధవారం సికింద్రాబాద్ బోయిన్
పల్లి రాయల్ ఎన్ క్లేవ్ లో గల అయ్యప్ప తీర్థ క్షేత్రం దేవాలయం లో ఆలయ ట్రస్ట్ చైర్మన్ అయ్యప్ప భక్తుల సేవకుడు కపిల్ బరాబరీ అద్వర్యం లో జరిగింది రాష్ట్రము లోని వివిధ జిల్లాలనుండి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాము , హిందూ పరిరక్షణ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ అయ్యప్పల జె ఎ సి కోర్ కమిటీ ప్రధాన సభ్యులు బుచ్చి రెడ్డి , రాధా క ృష? , ప్రేమ గాంధీ లు ముఖ్య తిధులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప దర్శనానికి లక్షలాదిగా వెళుతున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో కేరళ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ అధికారులు తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని, ఎంతో భక్తి శ్రద్ధలతో శబరిమలకు వెళ్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తోందని అన్నారు అందుకే తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఇరు రాష్ట్రాల భక్తులు క్షేమంగా స్వామిని దర్శించుకుని తిరిగి ఇంటికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై త్వరలోనే తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులను సైతం కలిసి విన్నవించనున్నామని, ప్రభుత్వాలు స్పందించకపోతే నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమం లో వివిధ జిల్లాల కు చెందిన అయ్యప్ప భక్తులు , హిందూ పరిరక్షణ సంఘాల నాయకులు, అయ్యప్ప సురక్ష సేవ దళాల సభ్యులు , భక్తులు పాల్గొన్నారు .

## రజనీకాంత్ - మణిరత్నం సినిమాపై క్లారిటీ..



వరుస సినిమాలతో బిజీగా ఉన్న రజనీకాంత్ త్వరలోనే మణిరత్నం దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్‌లో నటించనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయమై వీళ్లిద్దరి మధ్య చర్చలు జరిగాయని.. అన్నీ అనుకున్నట్లు జరిగితే డిసెంబరులో రజనీ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాపై స్పష్టత వచ్చే అవకాశముందని జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా ఈ వార్తలపై మణిరత్నం భార్య, నటి సుహాసిని క్లారిటీ ఇచ్చారు. అవి రూమర్సేనని స్పష్టంచేశారు. 'రజనీ – మణిరత్నం కాంబోలో ప్రస్తుతానికి ఏ సినిమా రావడంలేదు. వీళ్లిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తున్నట్లు వీళ్లకు కూడా తెలియదు. ఎవరైతే ఇలాంటి రూమర్స్ సృష్టించారో వాళ్లకు మాత్రమే ఈ సినిమా గురించి తెలుసు' అని తనదైన శైలిలో సమాధానమిచ్చారు. దీంతో వీళ్లిద్దరి కాంబినేషన్‌లో సినిమా లేదని స్పష్టమైంది.ప్రస్తుతం రజనీ 'వేట్టయన్' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. రూ.240 కోట్లు వసూళ్లు చేసి తలైవా హిట్ చిత్రాల లిస్ట్‌లో చేరింది. అలాగే రజనీ 'కూలీ'లో నటిస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ ఈ చిత్రం రూపొందుతోంది. నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీనితో పాటు రజనీ లైనప్‌లో 'జైలర్ 2' ఉంది. అలాగే మరో ఇద్దరు యువ దర్శకులు రజనీ కోసం కథలు సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ఇక మణిరత్నం ప్రస్తుతం కమల్‌హాసన్‌తో 'థగ్ లైఫ్' చేస్తున్నారు. 'నాయకన్' (1987) విజయం తర్వాత ఈ ఇద్దరి నుంచి వస్తున్న సినిమా ఇది. వేసవిలో ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలుస్తోంది.

# తక్కువ అంచనా వేయకండి: కంగువా రూ.2 వేల కోట్లు పక్కా!




డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలతో ఆకట్టుకునే సూర్య . ప్రస్తుతం కంగువా అనే పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాను స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి.ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, వీడియో గ్లింప్స్, టీజర్, ట్రైలర్ విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచాయి. రాక్?స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా పది భాషల్లో నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.కంగువ రిలీజ్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా కంగువ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా రూ.1000 కోట్ల క్లబ్ లోకి వెళుతుందా అని ప్రశ్న ఎదురవ్వగా.. కచ్చితంగా కంగువ రూ.2000 కోట్లు వసూలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "నేను రూ. 2000 కోట్ల బాక్సాఫీస్ వసూళ్లను ఆశిస్తున్నాను.. మీరు రూ.1000 కోట్ల మార్క్‌తో ఎందుకు తక్కువ అంచనా వేస్తున్నారు" అని ఆయన అన్నారు.అంతేకాకుండా.. తాను చెప్పినట్లుగా వెయ్యి కోట్లకు పైగా వసూళ్ల చేసిందనేందుకు సాక్ష్యంగా జీఎస్‌టీ బిల్లులను సైతం సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తాను అంటూ నిర్మాత ప్రకటించారు. ఒక నిర్మాత సినిమాపై నమ్మకంగా ఉండటం కామన్‌గా చూస్తూ ఉంటాం. కానీ ఈ నిర్మాత మాత్రం ఏకంగా రెండు వేల కోట్ల టార్గెట్ తో రాబోతున్నాం అంటూ ప్రకటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు.అయితే, ఈ రేంజ్ కలెక్షన్స్ అంటే.. ఇప్పటివరకు అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీ మాత్రం సాధించింది. బాహుబలి 2 సైతం ఈ మార్క్ ను బీట్ చేయాలనుకున్న సాధ్యం అవ్వలేదు. ఇక తాజాగా నిర్మాత కేఈ జ్ఞానవేల్ చేసిన కామెంట్స్ స్టోరీపై ఉన్న విశ్వాసంతో అన్నాడా లేక ఏదో తన సినిమాను ప్రెమోట్ చేయడం కోసం అన్నాడా తెలియాలంటే ఇంకో నెలరోజులు ఆగాల్సిందే.

## అర్జున్ దర్శకత్వంలో కొత్త సినిమా.. పేరేంటంటే!



వరుస సినిమాలతో అలరిస్తున్న హీరో అర్జున్ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'సీతా పయనం' పేరుతో అర్జున్ స్వీయ దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం ఒకేసారి విడుదల కానుంది. శ్రీరామ ఫిల్మ్స్ పతాకంపై ఇది రానుంది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.1981లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు అర్జున్. తర్వాత తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస చిత్రాలతో ఆకట్టుకుంటున్నారు. భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా, దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా పలు సినిమాలతో అలరిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో 2018లో ఓ తమిళ సినిమా వచ్చింది. మళ్లీ 6 ఏళ్ల విరామం తర్వాత ఇప్పుడు 'సీతా పయనం'తో మరోసారి సిద్ధమవుతున్నారు. విష్వక్‌సేన్ హీరోగా గతంలో ఓ సినిమా తెరకెక్కించాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ చిత్రం పట్టాలెక్కలేదు. ఈ ఏడాది 'విరున్ను' అనే తమిళ చిత్రంతో పలకరించిన అర్జున్ ప్రస్తుతం మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇవి చిత్రీకరణ దశలో ఉన్నాయి.

## నవంబరు నుంచే రంగంలోకి!



'దేవర'తో ఘన విజయాన్ని అందుకున్న ఎన్టీఆర్ తన అభిమానులకీ, ప్రేక్షకులకీ కృతజ్ఞతలు చెబుతూ ఓ ప్రకటనని విడుదల చేశారు. గత నెల రోజులుగా సినిమాని ఒక పండుగలా భావించి... భుజాలపై మోసి ఇంతటి ఘన విజయాన్ని అందించారంటూ చిత్రబృందంలోని ప్రతి ఒక్కరి కృషిని గుర్తు చేసుకున్నారు. ప్రేక్షకులు, అభిమానుల ప్రేమాభిమానాలే తనని ఈ స్థాయికి చేర్చాయని, ఎప్పుడూ గర్వపడే చిత్రాలే చేయడానికి ప్రయత్నిస్తానని అందులో పేర్కొన్నారు. విజయోత్సాహంలో ఉన్న ఎన్టీఆర్ తదుపరి సినిమాల కోసం రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో... ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న సినిమా చిత్రీకరణ నవంబరు నుంచే షురూ కానుంది. అయితే ఎన్టీఆర్ లేని సన్ని వేశాలతో మొదట కొంత భాగం చిత్రీకరణ సాగనున్నట్టు సమాచారం. అదే నెలలోనే 'వార్ 2'కి సంబంధించిన కీలక షెడ్యూల్‌లో పాల్గొననున్న ఎన్టీఆర్, అది పూర్తయిన వెంటనే ప్రశాంత్' నీల్ చిత్రం కోసం రంగంలోకి దిగనున్నట్టు సినీ వర్గాలు స్పష్టం చేశాయి. 'వార్ 2' ఎన్టీఆర్ చేస్తున్న తొలి హిందీ చిత్రం కావడం గమనార్హం.

## ఎల్లమ్మ హీరో నితిన్?



విజయవంతమైన 'బలగం' తర్వాత దర్శకుడు వేణు యెల్దండి తెరకెక్కించనున్న చిత్రం... 'ఎల్లమ్మ'. దిల్‌రాజు నిర్మాణంలో ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది పట్టాలెక్కనుంది. ఇందులో నటించే కథానాయకుడు ఎవరనేది దాదాపు ఖరారైనట్టే. నితిన్ ఈ కథకి పచ్చజెండా ఊపినట్టు తెలిసింది. మొదట ఈ ప్రాజెక్ట్ విషయంలో నాని పేరు తెరపైకొచ్చింది. ఆ తర్వాత మరో హీరో పేరు కూడా వినిపించినా, నితిన్ ఈ కథని మెచ్చి రంగంలోకి దిగాలని నిర్ణయించినట్టు తెలిసింది. 'బలగం' తరహాలోనే తెలంగాణ నేపథ్యంలో సాగే కథతో ఈ చిత్రం రూపు దిద్దుకోనుంది. వచ్చే ఏడాది చిత్రీకరణ మొదలు పెడతామని ఇటీవల ఓ వేడుకలో నిర్మాత దిల్‌రాజు తెలిపారు.

# నాని సరసన ఎవరు?



నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ చిత్రం మొదలైన సంగతి తెలిసిందే. విజయవంతమైన 'దసరా' తర్వాత, అదే బృందం కలిసి చేస్తున్న చిత్రమిది. సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే ఓ పీరియాడిక్ కథని సిద్ధం చేశారు శ్రీకాంత్. 'దసరా' సినిమాతో పోలిస్తే వంద రెట్లు అధిక ప్రభావం చూపించే కథ అని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఇందులో కథా నాయిక ఎవరనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. మొదట జాన్వీ కపూర్ పేరు ప్రచారంలోకి వచ్చింది. తాజాగా బాలీవుడ్‌కి చెందిన మరో భామ శ్రద్ధా కపూర్‌నీ చిత్రబృందం సంప్రదించినట్టు తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో, అందుకు తగ్గ కథానాయికే ఉండాలనేది దర్శకనిర్మాతల ఆలోచనగా తెలుస్తోంది. అందుకే జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న కథానాయిక ఎంపికపైనే దృష్టి పెట్టారు. మరి ఎవరు ఖరారవుతారనేది చూడాలి.

